తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice

వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

18-04-2026

శనివారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 79

PUBLISHED FROM HYDERABAD   పేజీలు-8   వెల:రూ.4 /–

## ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరించాలి

- పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలి
- సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ సమస్యలను నిర్మూలించాలి
- ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సమన్వయంతో గ్రామంలో సుపరిపాలన అందించాలి
- 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు వర్క్ షాప్ నిర్వహణ



5



## పట్టు విడవని భట్టి.. మెట్టు దిగిన ఆర్టీజన్లు..

- ఐదురోజుల క్రితమే సమ్మె విరమించమని చెప్పిన పవర్ జాక్
- అప్పుడు కాదని ఇప్పుడు అవునన్న నేతలు
- ఫలితంగా 5 రోజుల వేతనం కోత
- చర్చలు లేకుండానే సమ్మె విరమణ
- మంత్రి హామీకి సైలన్స్ జాక్
- 10 రోజుల విద్యుత్ ఆర్టీసియన్ల సమ్మెకు తెర

హైదరాబాద్, సిరిన్యూస్ (ప్రత్యేక ప్రతినిధి) ఏప్రిల్17:
ఒకే సంస్థ ఒకే విధానం అనే నినాదంతో గత పది రోజులుగా విద్యుత్ ఆర్టీజన్లు చేస్తున్న సమ్మెకు తెరపడింది. శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తో జరిగిన చర్చల్లో కేవలం హామీ తోనే సమ్మె విరమణ ప్రకటన చేసారు. గత పదిరోజులుగా సమ్మె విరమిస్తేనే చర్చలు అనే మొండి పట్టుతో ప్రభుత్వం ఉండగా,తమ డిమాండ్లకు ఒప్పుకుంటేనే

మిగతా 2వ పేజీలో..

నాసిక్ టీసీఎస్ లో బయటపడ్డ భారీ మత మార్పిడి నెట్‌వర్క్!
హిందూ అమ్మాయిలే లక్ష్యంగా మాయాజాలం
మత మార్పిడి ముఠాకు సూత్రధారి నిధా ఖాన్
ప్రమోషన్ల పేరుతో విదేశీ టూర్లు..
మలేషియా నుంచి విష ప్రచారం
కుటుంబాన్ని దూరం చేసి ఇస్లాంలోకి మార్చే పకడ్బందీ ప్లాన్
టీం లీడర్ల ముసుగులో తిరుగుతున్న మత మృగాలు..
2022 నుంచి సాగుతున్న దారుణం




## కార్పొరేట్ ముసుగులో లవ్ జిహాదీ కోరలు!

మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో వెలుగు చూసిన ఈ సంచలన ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ కార్యాలయం వేదికగా సాగిన ఈ 'కార్పొరేట్ లవ్ జిహాద్' ఉదంతం, మత మార్పిడి ముఠాల వ్యూహాలు ఎంతటి ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయో అద్దం పడుతోంది. సాధారణంగా లవ్ జిహాద్ అంటే వీధుల్లోనో, సామాజిక మాధ్యమాల్లోనో జరిగే పరిణామంగా చూసేవాళ్ళం. కానీ, నాసిక్ పోలీసులు ఛేదించిన ఈ కుట్ర వెనుక విద్యావంతులైన కార్పొరేట్ ఉద్యోగుల హస్తం ఉండటం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది.

మిగతా 2వ పేజీలో..



## ఏరోస్పేస్ వ్యూహాత్మక కేంద్రంగా తెలంగాణ

- ఆర్అండ్‌డీ, అడ్వాన్స్డ్ మాన్యు ఫ్యాక్చరింగ్‌పై ప్రత్యేక దృష్టి
- ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా సదస్సులో శ్రీధర్‌బాబు

2

2 శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం



## సిగాచి బాధితులకు కోటి పరిహారం ఎక్కడ?

ఒక్కో కుటుంబానికి సగటున రూ.45 లక్షలే అందాయి
మిగిలిన పరిహారం ఎగ్గొట్టారు
హామీ ఇచ్చి నిలబెట్టుకోని రేవంత్ సర్కార్
ప్రతి కుటుంబానికి కోటి చెల్లించాలి
మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 18 (సిరి న్యూస్):
సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాద బాధితులకు ఇచ్చిన కోటి రూపాయల పరిహారం హామీని కూడా నిలబెట్టుకోలేక సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసమర్థతను మరోసారి బయటపెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు

మిగతా 2వ పేజీలో..



3

డీలిమిటేషన్‌తో మహిళా బిల్లును ముడి పెట్టడంతోనే విఫలం

- మహిళా రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని విమర్శ

## బాయిల్డ్ రైస్ సేకరించండి



3

పాత బకాయిలు రూ.1,468.94 కోట్లు విడుదల చేయండి
పోషకాహార బియ్యం పంపిణీని పునఃప్రారంభించండి
కేంద్ర మంత్రికి సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ వినతి



'రోహిత్ వేముల చట్టం' రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘం

భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
ఉన్నత విద్యలో వివక్ష నివారణే లక్ష్యం

2

## రేవంత్ రెడ్డికి పబ్లిసిటీ వ్యామోహం

- సచివాలయ ఉద్యోగులకు శాపం
- ఆర్టీసీ కార్మికులకు ద్రోహం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):
తెలంగాణలో పాలనను గాలికి వదిలేశారని, కాంగ్రెస్ అరాచకంలో సామాన్య ప్రజలు, కార్మికులు, చివరకు ప్రభుత్వ ఉద్యోగులు కూడా రోడ్లెక్కి

మిగతా 3వ పేజీలో..





ఈవీ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక

అధికారులకు సీఎస్ రామకృష్ణా రావు ఆదేశాలు 2

## కాళేశ్వరం బ్యారేజీల బలోపేతానికి ప్రత్యేక కమిటీ

- మూడు బ్యారేజీల స్థితిపై సమగ్ర పరిశీలన
- కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఆధ్వర్యంలో నిపుణుల బృందం
- జూన్ 2026లోగా సాంకేతిక పరీక్షలు పూర్తి లక్ష్యం

2






## తేజస్వీ వ్యాఖ్యలపై తెలంగాణ ఎంపీల నిరసన

వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్
క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎంపీల నినాదాలు
బీజేపీ కార్యాలయం ముట్టడించిన బీఆర్ఎస్వీ నేతలు

3

లక్ష్యాన్ని సాధించే మార్గాలు కూడా మంచివే కావాలి

- ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు గాంధీజీ మాట మార్గదర్శకం
- మహిళా బిల్లుపై మంత్రి సీతక్క



3



# శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):

హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శాస్త్రి పురం రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ రూ.71 కోట్లు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో నాలుగు లేన్లలో ఫ్లై ఓవర్‌ను జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వ యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమాకు 30 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలావరకు తగ్గనుంది. ఈఫ్లై ఓవర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వట్‌పల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో ప్రాంతాల మధ్య కనెక్టివిటీ మెరుగుపడింది.

# 'రోహిత్ వేముల చట్టం' రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘం

- భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- ఉన్నత విద్యలో వివక్ష నివారణే లక్ష్యం

హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):

ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షను అరికట్టేం దుకు ప్రతిపాదిస్తున్న "రోహిత్ వేముల తెలంగాణ చట్టం" రూపకల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్త ర్వులు జారీ చేసింది.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ఈ కమిటీ పనిచేయనుంది. ప్ర తిపాదిత బిల్లును సమగ్రంగా పరిశీలించి అవ సరమైన సిఫార్సులు చేయడం ఉపసంఘం ప్రధాన బాధ్యతగా నిర్ణయించారు. ఈ కమిటీలో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా నియమి తులయ్యారు.

ఉన్నత విద్యా వ్యవస్థలో వివక్షకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో సమగ్ర చట్టం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. విద్యా ర్థుల హక్కులను రక్షించడం, విద్యాసంస్థల్లో సమానత్వాన్ని పెంపొందించడం ఈ చట్టం ముఖ్య ఉద్దేశ్యాలుగా పేర్కొంటున్నారు.

కమిటీ సమర్పించే సూచనల ఆధారంగా ప్ర భుత్వం తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల భద్రత, గౌ రవాన్ని కాపాడే దిశగా ఈ చట్టం కీలకంగా మారుతుందని అధికారులు భావిస్తున్నారు.

## సిగాచి బాధితులకు
# కోటి పరిహారం ఎక్కడ?



మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రమాదంలో 54 మంది కార్మి కులు ప్రాణాలు కోల్పోయినా వారి కుటుంబా లకు పూర్తి స్థాయిలో పరిహారం అందలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన లెక్కల ప్రకారం ఇప్పటివరకు రూ.24.51 కోట్లు మాత్రమే చెల్లించగా, ఒక్కో కుటుంబానికి సగటున రూ.45.40 లక్షలు మాత్రమే అందాయని తెలిపారు. ము ఖ్యమంత్రి ప్రకటించిన కోటి రూపాయల పరి హారంలో పెద్ద మొత్తాన్ని ప్రభుత్వం ఎగ్గొట్టిం దని విమర్శించారు. మిగిలిన రూ.29 కోట్లకు పైగా బకాయిని చెల్లించకుండా బాధితులను నట్టేట ముంచిందని అన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కలిసి పరిహారం లెక్కల్లో మోసం చేస్తున్నాయని, కంపెనీ ఇచ్చిన పరిహారంలో పీఎఫ్, ఈఎస్ఐ, బీమా డబ్బులను కూడా కలిపి చూపిస్తున్నారని ఆరోపించారు. ఇది కార్మికుల హక్కులను దోపిడీ చేయడమేనని అన్నారు. ప్రమాదంలో భద్రతా ప్రమాణాలు పూర్తిగా విస్మరించబడ్డాయని, అనుమతికి మించిన సామర్థ్యంతో యంత్రాలు నడిపార ని పేర్కొన్నారు. ఈ ఘటన కేవలం ప్రమాదం కాదని, నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని వ్యాఖ్యానించారు. బాధితులకు న్యాయం జరగకపోవడంతో హైకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే పోలీసులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అరెస్టులు కూడా నాటకీయంగా జరిగాయని విమర్శించారు. ప్రభుత్వానికి చి త్తశుద్ధి ఉంటే కంపెనీ యాజమాన్య ఆస్తులను అటాచ్ చేసి అయినా బాధితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతదేహాల సాక్షిగా ఇచ్చిన హామీ ప్రకారం, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులకు సంబంధం లేకుండా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# 'జాతీయ విపత్తును అడ్డుకున్న రోజు' : సీఎం రేవంత్‌రెడ్డి

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై స్పందన
- ప్రతిపక్షాల ఐక్యతతో ప్రమాదం తప్పిందని వ్యాఖ్య

హైదరాబాద్ 8 (సిరి న్యూస్):

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందకుండా నిలిచిపోవడం దేశానికి జాతీయ విపత్తు తప్పినట్టేనని ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి పక్షాలు ఏకమై పోరాడిన ఫలితమే ఈ పరిణా మమని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య శక్తుల సమిష్టి కృషితో దేశానికి ముప్పుగా మారే పరిస్థితిని అడ్డుకోగలిగామని సీఎం తెలిపారు. ప్రతిపక్ష నేతలు సమన్వయం తో వ్యవహరించడంతో ఈ బిల్లు ఆమోదం పొందకుండా నిలిచిపోయిందని ఆయన అభి ప్రాయపడ్డారు.

దేశ రాజకీయ చరిత్రలో ఈ రోజును ఒక ము ఖ్యమైన రోజుగా గుర్తుంచుకుంటారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కలిసి నిలిచిన ప్రతిపక్ష నాయకత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# 'ఏరోస్పేస్' వ్యూహాత్మక కేంద్రంగా తెలంగాణ

- సవాళ్లు, మార్పుల్ని అందిపుచ్చుకునేలా ఎకో సిస్టం అభివృద్ధి
- ఆర్‌అండ్‌డీ, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్‌పై ప్రత్యేక దృష్టి
- ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):



భవిష్యత్తు ఏరోస్పేస్ రంగ అవసరాలకు అనుగు ణంగా తెలంగాణను దేశానికి ఒక వ్యూహాత్మక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఆర్ అండ్ డీ, అడ్వాన్స్‌డ్ మాన్యు ఫ్యాక్చరింగ్, సర్టిఫికేషన్ అండ్ కాంప్లియెన్స్.. ఈ మూడింటినీ అనుసంధానించగలిగే దేశాలు, రాష్ట్రాలే రాబోయే రోజుల్లో ఏరోస్పేస్‌లో గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతాయన్నారు. ఆ దిశగా ఈ రంగంలో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సవాళ్లు, మార్పుల్ని అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ది ఏరోనా టికల్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో 'ఛేంజింగ్ సినారియో ఇన్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ సర్టిఫికేషన్' అంశంపై శుక్రవారం నిర్వ హించిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఏరోస్పేస్ అంటే యంత్రాల తయారీ మాత్రమే కాదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది ఒక దేశ వ్యూహాత్మక శక్తికి, ఆత్మ విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోందని అన్నారు. ఈ రంగంలో ఒకప్పుడు యూఎస్, రష్యా, ఐరోపా దేశాలే ఆధిపత్యం చెలాయించేవని, ఇప్పుడు వాటికి దీటుగా గ్లోబల్ సప్లై చైన్‌లో మన దేశం కూడా 'కీ' రోల్ ప్లే చేస్తోందని అన్నారు. యునెస్కో గణాంకాల ప్రకారం ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో సైంటిస్టులు, ఇంజనీర్లు మన దేశంలోనే ఉన్నారన్నారు. మెకిన్సే నివేదిక ప్రకారం ల్యాబ్‌ల్లో జరిగే పరిశోధనల్లో 30 శాతం కూడా కమర్షియ ల్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పరిశోధనల్ని ఉత్ప త్తులుగా మార్చాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగు తున్నామని ఆయన అన్నారు. డెలాయిట్ గ్లోబల్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ సర్వే ప్రకారం నేడు 74 శాతం మంది ఏరోస్పేస్ సీఈఓలు కేవలం తక్కువ ఖర్చు కంటే పటిష్ఠమైన సప్లైచైన్, తయారీ సామ ర్థ్యానికే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 42,000 కొత్త ఎయిర్ క్రాఫ్ట్స్ అవసరం ఉంటుందని బోయింగ్, ఎయిర్‌బస్ సంస్థలు అంచనా వేశాయన్నారు. ఈ డిమాండ్‌ను హైదరాబాద్ అందిపుచ్చుకునేలా ఇక్కడి ప్రిసిషన్ ఇంజనీరింగ్, డిఫెన్స్ మాన్యు ఫ్యాక్చరింగ్ నెట్‌వర్క్, బలమైన ఎంఎస్ఎంఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఇప్పటికీ మనం ఏరోస్పేస్ టెస్టింగ్, సర్టిఫికేషన్ కోసం విదేశాలపైనే ఆధారపడాల్సి వస్తోందని, ఫలితంగా ఖర్చు పెరగడమేకాక ఉత్పత్తుల గ్రౌం డింగ్‌కు 18 నుంచి 24 నెలల వరకు అదనపు సమయం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచస్థాయి సర్టిఫికేషన్ ఎకో సిస్టం అభివృద్ధి కి హైదరాబాద్ అన్ని రకాలుగా అనుకూలంగా ఉందని, ఆ దిశగా కేంద్రం చొరవ చూపాల్సిన అవసరముందని శ్రీధర్‌బాబు అన్నారు.

డ్రోన్లు, రీయూజబుల్ రాకెట్లు, ఏఐ ఏవియాని క్స్, 3డీ ప్రింటింగ్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ తదితర అంశాలు రాబోయే రోజుల్లో ఏరోస్పేస్ భవిష్యత్తును శాసిస్తాయన్నారు. అందుకు అను గుణంగానే ఇప్పటి నుంచే తెలంగాణను సిద్ధం చే స్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఉన్న 1,500కు పైగా ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయి ఏరోస్పేస్ దిగ్గజ సంస్థలకు విడిభాగాలను సరఫరా చేస్తూ మేడిన్ తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చే స్తున్నాయన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్ ఆర్‌అండ్ డీ ఇన్‌స్టిట్యూషన్లు, గ్లోబల్ ఓఈఎంలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ఆదిభట్ల ఏరోస్పేస్ ఎస్ ఈజెడ్, ప్రత్యేక ఏరోస్పేస్ పార్కులు, రోడ్డు నెట్ వర్క్ తదితర మౌలిక సదుపాయాలు, టాలెంట్ పూల్ ప్రపంచ ఏరో స్పేస్ దిగ్గజ సంస్థలు తెలంగాణ వైపు చూసేలా చేశాయన్నారు. హైదరాబాద్ వేదికగా ఏరో స్పేస్ భవిష్యత్తును నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోన్న రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామి కవేత్తలు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తలను మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానించారు. అనంతరం ఏరోస్పేస్ రంగంలో విశేష కృషి చేసిన పలువురు శాస్త్రవేత్తలు, ప్రముఖులను ఆయన సత్కరించారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే సారస్వత్, డీజీ సీఎస్ఐఆర్ అండ్ డీఎస్ఐఆర్ సె క్రటరీ డీ.ఎన్ కళైసెల్వి, ది ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు డాక్టర్ సతీష్ రెడ్డి, డాక్టర్ సోమనాథ్, రాజబాబు, డాక్టర్ శివ సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం బ్యారేజీల బలోపేతానికి ప్రత్యేక కమిటీ

- మూడు బ్యారేజీల స్థితిపై సమగ్ర పరిశీలన
- కల్నల్ పరీక్షిత్ మెహ్రా ఆధ్వర్యంలో నిపుణుల బృందం
- జూన్ 2026లోగా సాంకేతిక పరీక్షలు పూర్తి లక్ష్యం
- జాతీయ డ్యామ్ భద్రత ప్రమాణాలతో మరమ్మత్తుల ప్రణాళిక

హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):



కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన కీలక బ్యారే జీల భద్రతను మరింత బలోపేతం చేయడా నికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల స్థితిపై తలెత్తిన సందేహాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభు త్వం వెల్లడించింది. జాతీయ స్థాయి నిపుణుల సూచనలను అనుసరిస్తూ ఈ మూడు బ్యారేజీ ల్లో భూగర్భ పరిస్థితులను తెలుసుకునే జియో ఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు నిర్వహిం చనున్నారు. ఈ పనుల కోసం నీటి పారుదల శాఖలో టన్నెల్స్-సేఫ్టీ విభాగం కార్యదర్శి కల్నల్ పరీక్షిత్ మెహ్రా నాయకత్వంలో ఉన్నత స్థాయి బృందాన్ని నియమించారు. ఆధునిక సాంకేతిక పద్ధతుల సహాయంతో బ్యారేజీల పునాదుల బలం, భూగర్భ పరిస్థితులను వి శ్లేషించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యతగా ఉంటుంది. పరీక్షల ద్వారా లభించే వివరాల ఆధారంగా మరమ్మత్తులు, బలోపేత పనులకు తుది ప్రణాళిక రూపొందించనున్నారు. కేంద్ర జల సంఘం మరియు జాతీయ డ్యామ్ భద్రత సంస్థ ఆమోదించిన నమూనాలకు అనుగుణం గా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోనున్నారు. నిర్మాణంలో ఉన్న లోపాలను సరిచేసి భవిష్యత్తు లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవ డమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వర్షాకాలం ప్రా రంభానికి ముందే పరిస్థితిపై పూర్తి అవగాహన కలగాలనే ఉద్దేశంతో జూన్ 2026 నాటికి అన్ని సాంకేతిక పరీక్షలను పూర్తి చేయాలని కమిటీకి గడువు విధించారు. అవసరమైన చోట తాత్కా లిక రక్షణ చర్యలను కూడా చేపట్టాలని అధికా రులకు సూచించారు. ప్రాజెక్టు పునరుద్ధరణ పూర్తయితే సాగునీటి సరఫరా వ్యవస్థ మరింత స్థిరంగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. నిపుణుల నివేదిక అందిన వెంటనే మరమ్మత్తు పనులను వేగంగా ప్రారంభించేందుకు అవసర మైన నిధులు, సాంకేతిక సహకారం అందించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.



# ఈవీ చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక

- అధికారులకు సీఎస్ రామకృష్ణా రావు ఆదేశాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):

భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అధిక సంఖ్యలో విద్యుత్ వాహనాల (ఈవీ) చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు అధికారు లను ఆదేశించారు. విద్యుత్ వాహనాల వినియోగం అధికమైనందున పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని చార్జింగ్ కేం ద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండేలా సమగ్ర వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర సచివా లయంలో ఈవీ చార్జింగ్ మౌలిక వసతుల అమలుపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీ మౌలిక వసతుల విస్తరణకు చేపట్టాల్సిన చర్యలపై సీఎస్ సమీక్షించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగవంతం అవుతున్నందున వినియోగదారుల అవస రాలను తీర్చడానికి విస్తృతమైన చార్జింగ్ నెట్‌వర్క్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఈవీ చార్జింగ్ మౌలిక వస తులను మ్యాపింగ్‌కు, పర్యవేక్షించడానికి కేంద్రీకృత, రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డ్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ డ్యాష్‌బోర్డ్ ఈవీ కేంద్రాల ఏర్పాటు ప్రణా ళిక, పురోగతి పర్యవేక్షణ, పారదర్శకతకు కీలక సాధనంగా ఉపయోగపడుతుంద న్నారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కా ర్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అపా ర్టుమెంట్ భవనాల బేస్‌మెంట్‌లలో ఈవీ చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయడాన్ని తప్పనిసరి చేసే విధానాన్ని రూపొందించే ప్రక్రియలో ఇంధన శాఖ ఉందని వెల్ల డించారు. ఈ విధానం నగరవాసులకు సౌకర్యవంతమైన హోమ్ చార్జింగ్ అవకా శాలను కల్పించడం ద్వారా ఈ వాహనాల వినియోగాన్ని పెంచడానికి దోహదపడు తుందన్నారు. సమావేశంలో రవాణా, రోడ్లు, భవనాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, టీజీఐఐసీ వైస్ చైర్మన్ అండ్ ఎండీ శశాంక, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీరెడ్‌కో ఎండీ అనిలా వవిల్లా, ఓఈఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టు విడవని భట్టి.. మెట్టు దిగిన ఆర్టీజన్లు..




మొదటిపేజీ తరువాయి

సమ్మె విరమిస్తామని టీజాక్ మొండికేసింది. కానీ శుక్రవారం ట్రాన్స్కో సీఎండీ పిలుపు మేరకు విద్యుత్ శాఖ మంత్రిని ట్ జాక్ ఛైర్మెన్ సతీష్ రెడ్డి బృందం కలిసింది. తమ డిమాం డ్లను మంత్రి బట్టి ముందుంచగా ఎదున్న సీఎండీ గారు మీకు సానుకూలంగా ఉంటారు ,వారితో చర్చించండి ఆర్థిక భారం లేని అన్ని డిమాండ్లు పరిష్కరిస్తాం.ముందు సమ్మె విరమించండని మంత్రి కోరగా అయన హామీ మేరకు సమ్మె విరమిస్తున్నట్టు జాక్ నేతలు ప్రకటించారు.

**ట్రాన్స్కో సీఎండీ పెద్దన్న పాత్ర**

సంస్థలో సమ్మె సమస్యలకు దారితీస్తుందని గమనించిన ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ గురువారం ఆర్టీసియన్ టీజాక్ నేతలను చర్చలకు అహ్వానించారు. ఈ సందర్భంగా సంస్థను కాపాడుకోవాలంటే సమ్మె విర మించాలని అయన జాక్ నేతలను కోరారు. మీ డిమాండ్లలో సాధ్యమైనవి కచ్చితంగా ఇప్పిస్తా కానీ ముందు సమ్మె విరమించండని కోరారు.మంత్రితో సమావేశం ఏర్పాటు చేయాలనీ ఈ సందర్భంగా టిజాక్ నేతలు కోరగా అందుకు అయన అంగీకరించారట. దాని ఫలితమే శుక్రవారం మంత్రి భట్టి విక్ర మార్కాతో జరిగిన టీజాక్ మీటింగ్. సంస్థకు మేలు చేయాలన్న ఆలోచనతో పాటు కార్మి కుల పక్షాన మంత్రితో చర్చలకు అవకాశం కల్పించడం వల్లే సమ్మె విరమణ జరిగిందని ఆర్టీసియన్ నేతలు తెలిపారు.

**ఐదు రోజుల క్రితమే ఒప్పుకుంటే..**

ఆర్టిసియన్ల సమ్మె విరమణకు పవర్ జేఏసీ మంత్రి బట్టి విక్రమార్కతో ప్రత్యకంగా సమావేశం అయ్యింది. అప్పట్లో మంత్రి సైతం విద్యుత్ శాఖ. పరిస్థితి కేంద్రం ప్రైవేట్ పరం చేయాలన్న ఉద్దేశాన్ని వివరిం చారట. ఈ పరిస్థితుల్లో సమ్మె చేసి సంస్థను మరింత నష్టాలపాలు చేయడం సరికాదని సమ్మె విరమిస్తే తప్పక సానుకూలమైన చర్చలు జరుపుతామని చెప్పారట. అదే వి షయాన్నీ ఆర్టీసియన్ జేఏసీ కి వివరించినా అప్పట్లో ఒప్పుకోలేదు. ఒకవేళ ఒప్పుకునుం టే 5 రోజుల వేతనం కోతతో పాటు చర్చల్లో సానుకూలత లేనపుడు పవర్ జేఏసీ పై ఒత్తిడి ఉండేది. విద్యుత్ శాఖలో అన్ని రకాల ఉద్యోగుల జాయింట్ ఆక్షన్ కమిటీ పవర్ జేఏసీ అది తెలిసి కూడా అప్పట్లో నిర్లక్ష్యం చేయడం వల్ల ఆర్టీసియన్లకు కొంత మేర అన్యాయం జరిగినట్టే అని విశ్లేషకులు భావిస్తున్నారు.

**హామీ మాత్రమే ఇచ్చారు!**

ఆర్టీసియన్ల డిమాండ్లకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో జరిపిన చర్చల్లో కేవలం చేద్దాం అన్న హామీ మాత్రమే లభించినట్టు సమాచారం. మూడురోజుల్లో ట్రాన్స్కో సీఎండీ , ఇంధన శాఖ కార్యదర్శి సమక్షంలో చర్చలు జరిగే అవకాశం ఉంది. అక్కడ ఇప్పుడుంచిన డిమాండ్లలో అధికారులు ఒప్పుకున్న వాటికే పరిష్కారం లభించే అవకాశం ఉంది. ఆర్టీజన్ల డిమాండ్లకు ప్రభుత్వం ఒప్పుకుం దన్న సమాచారంతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆర్టీసియన్లు టపాకులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇక రేపటినుండి యదాతతంగా విధుల్లోకి ఆర్టీసియన్లు చేరనుండటంతో తెలంగాణ లోని రెండు విద్యుత్ యాజమాన్యాలు ఉపిరిపీల్చుకు న్నాయ్.

# రేవంత్ రెడ్డికి పబ్లిసిటీ వ్యామోహం

మొదటిపేజీ తరువాయి

నిరసన తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ఆవేదన కలిగిస్తున్నాయన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే నిలయం సెక్రటేరియట్‌లోనే ఇవాళ ఉద్యోగులు భోజన విరామ నిరసన చేస్తున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత అసమర్థంగా ఉందో అర్థమవుతోందన్నారు. పీఆర్సీ అమలు లేదు.. పెండింగ్ డీఏలు రావు.. హెల్త్ కార్డులు పనిచేయవు.. చివరకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఓపీఎస్ హామీని కూడా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్డెక్కిన సచివాలయ ఉద్యోగుల 'భోజన విరామ నిరసన'కు, 22 నుంచి సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులకు బీజేపీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తోందన్నారు. తమ హక్కుల కోసం, విలీనం కోసం ఈనెల 22 నుంచి సమ్మెకు వెళ్తున్న ఆర్టీసీ కార్మికులను చూసి ప్రభుత్వం వణుకుతోందని, అందుకే కొన్ని జేఏసీలో లేని సంఘాలతో లాలూచీపడి కార్మికుల ఐక్యతను దెబ్బతీయాలని రేవంత్ రెడ్డి సర్కారు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. గతంలో కూడా ఇలాగే కార్మికులను మోసం చేశారన్నారు. పీఆర్సీ, ఎరియర్స్ అడిగితే కుట్రలు చేస్తారా.. మీ అసమర్థతకు ఆర్టీసీ కార్మికుల కుటుంబాలను బలి చేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రమంతా సమ్మెల బాట పట్టినా, ఉద్యోగులు ఆందోళనలో ఉన్నా సీఎంకి మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని దుయ్యబట్టారు. ఆయనకు తన వ్యక్తిగత ప్రతిష్ట నిర్మాణం మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద లేదని ఎద్దేవా చేశారు. జాతీయ నాయకుడిగా ఎదగాలనే ఆరాటంతో దేశాన్ని విడగొట్టేలా నార్త్ వర్సెస్ సౌత్ అంటూ విషం చిమ్ముతున్నారన్నారు. ప్రధాని మోదీ మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకొస్తున్న చరిత్రాత్మక చట్టాన్ని అడ్డుకోవడానికి వితండవాదాన్ని తెరపైకి తెస్తున్నారన్నారు. డీలిమిటేషన్ పేరుతో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తూ మహిళల హక్కులకు గండికొట్టాలని చూడటం దుర్మార్గమని రామచందర్‌రావు అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే సీఎం మాత్రం ఢిల్లీ పర్యటనలు, రాజకీయ వక్రీకరణలు, విద్వేషాలు చెచ్చగొట్టడంలో మునిగిపోయారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తక్షణమే సచివాలయ ఉద్యోగుల డిమాండ్లను, ఆర్టీసీ కార్మికుల సమ్మెకు కారణమైన సమస్యలను పరిష్కరించాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్‌రావు తెలిపారు.

**మహిళా సాధికారత డిమాండ్‌ను నెరవేరుస్తున్న మోదీ**

మహిళా సాధికారత కోసం ముప్పయ్యేళ్లకు పైగా దేశ మహిళలు ఎదురుచూస్తున్న చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ డిమాండ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని రామచందర్‌రావు తెలిపారు. 2023లో చట్టంగా మారిన నారీశక్తి వందన్ అధినియం రాజ్యాంగ సవరణ ద్వారా 2029 నుండి అమలులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇది దేశ మహిళల సాధికారత దిశగా ఒక చరిత్రాత్మక నిర్ణయమన్నారు. పల్లవి కాలేజీలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సాండ్ ఆర్ట్ కార్యక్రమంలో పాల్గొని మహిళల తరఫున ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాయిల్డ్ రైస్ సేకరించండి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):**

యాసంగి పంటకు సంబంధించి తెలంగాణ నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల(ఎల్ఎంటీ) బాయిల్డ్ రైస్ సేకరించాలని కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో పండే యాసంగి పంట బాయిల్డ్ రైస్ మిల్లింగ్‌కు అనుకూలమని వారు కేంద్ర మంత్రికి తెలియజేశారు. గత ఆరు యాసంగి సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) సరఫరా గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి జోషిని ఆయన నివాసంలో రేవంత్, ఉత్తమ్‌లు శుక్రవారం ఉదయం కలిశారు. దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్‌కు భారీ డిమాండ్ ఉన్నందున సరఫరా పెంచాలని ఇటీవల కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం అధికారులు సూచించిన విషయాన్ని వారు కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. తెలంగాణలో ఈ యాసంగి సీజన్‌లో 90 ఎల్ఎంటీ ధాన్యం ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో యాసంగి పంటకు సంబంధించి మొత్తం 30 ఎల్ఎంటీ బాయిల్డ్ రైస్(5 శాతం నూకతో), 5 ఎల్ఎంటీ రా రైస్ (10 శాతం నూకతో) సరఫరా చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే 201415 వర్షాకాలం పంట అదనపు లేవీ సేకరణకు సంబంధించిన రూ.1,468.94 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తి, సేకరణలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ధాన్యం సేకరించిన 48 గంటల్లోనే రైతులకు తాము చెల్లింపులు చేస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలియజేశారు. పౌరసరఫరాల శాఖ మీద ఉన్న ఒత్తిడిని గుర్తించి వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. కాగా, పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపాల నివారణకు పోషకాహార బియ్యాన్ని (ఎఫ్ఆర్‌కే) పాఠశాలలు, వసతి గృహాలు, ఐసీడీఎస్‌ల పరిధిలో పంపిణీ చేసేవారని, ఇటీవల దానిని నిలిపివేశారని, వెంటనే దానిని పునః ప్రారంభించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ సింగ్, కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణన్‌కు సీఎం నివాళులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:**

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. భార□ దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారన్నారు. భారత దేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.



# కార్పొరేట్ ముసుగులో లవ్ జిహాదీ కోరలు!

- నాసిక్ టీసీఎస్ లో బయటపడ్డ భారీ మత మార్పిడి నెట్‌వర్క్!
- హిందూ అమ్మాయిలే లక్ష్యంగా మాయాజాలం
- మత మార్పిడి ముఠాకు సూత్రధారి నిధా ఖాన్
- ప్రమోషన్ల పేరుతో విదేశీ టూర్లు.. మలేషియా నుంచి విష ప్రచారం
- కుటుంబాన్ని దూరం చేసి ఇస్లాంలోకి మార్చే పకడ్బందీ ప్లాన్
- టీం లీడర్ల ముసుగులో తిరుగుతున్న మత మృగాలు..
- 2022 నుంచి సాగుతున్న దారుణం
- దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న 'కార్పొరేట్ జిహాద్' నెట్వర్క్
- ఒకే ఒక్క 'రంజాన్ ఉపవాసం' పట్టించిన అసలు నిజం..




**ప్రత్యేక ప్రతినిధి, (సిరి న్యూస్)**

మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో వెలుగుచూసిన ఈ సంచలన ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ కార్యాలయం వేదికగా సాగిన ఈ 'కార్పొరేట్ లవ్ జిహాద్' ఉదంతం, మత మార్పిడి ముఠాల వ్యూహాలు ఎంతటి ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయో అద్దం పడుతోంది. సాధారణంగా లవ్ జిహాద్ అంటే వీధుల్లోనో, సామాజిక మాధ్యమాల్లోనో జరిగే పరిణామంగా చూసేవాళ్ళం. కానీ, నాసిక్ పోలీసులు ఛేదించిన ఈ కుట్ర వెనుక విద్యావంతులైన కార్పొరేట్ ఉద్యోగుల హస్తం ఉండటం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. టీసీఎస్ వంటి అంతర్జాతీయ సంస్థలో టీం లీడర్లుగా, హెచ్ఆర్ అధికారులుగా పనిచేస్తున్న వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి, హిందూ అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుని ఈ దారుణానికి ఒడిగట్టారు. 2022 నుంచి 2026 మార్చి వరకు సుమారు నాలుగేళ్ల పాటు ఈ చీకటి దందా నిరాటంకంగా సాగింది.

**ఆర్థిక బలహీనతలే పెట్టుబడిగా..**

ఈ జిహాదీ ముఠా అత్యంత వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. కంపెనీలో హెచ్ఆర్‌గా పనిచేస్తున్న నిధా ఖాన్ ఈ నెట్వర్క్‌లో కీలక పాత్రధారి. ఆమె ఉద్దేశపూర్వకంగానే 18 నుంచి 25 ఏళ్ల లోపు వయస్సు ఉండి, ఆర్థికంగా వెనుకబడిన హిందూ కుటుంబాలకు చెందిన అమ్మాయిలను ఉద్యోగాల్లోకి తీసుకునేది. నియామక ప్రక్రియలో హెచ్ఆర్‌దే తుది నిర్ణయం కావడంతో, మతం మార్చడానికి అనువుగా ఉన్న 'సాఫ్ట్ టార్గెట్స్'ను ఆమె ఎంచుకునేది. ఇలా ఎంపికైన అమ్మాయిలను పకడ్బందీగా తమ ముఠాకు చెందిన టీం మేనేజర్ల గ్రూపుల్లోకి చేర్చేవారు.

**జిహాదీ ముఠా వ్యూహం.. మానసిక దాడి**

నియామకం పూర్తయ్యాక అసలు కథ మొదలయ్యేది. డానిక్షేక్, అసిఫ్ అన్సారీ, షఫీ షేక్, షరీఫ్ ఖురేషి, రవూఫ్ మెమొన్, తౌసీఫ్ అత్తర్ వంటి టీం మేనేజర్లు బాధితులపై మానసిక ఒత్తిడి పెంచేవారు. మొదట హిందూ ధర్మాన్ని, దేవుళ్లను తక్కువ చేసి మాట్లాడటం.., బాధితుల జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలకు కూడా హిందూ దేవుళ్లే కారణమని, ఆ దేవుళ్లను పూజించడం వల్లే కష్టాలు వస్తున్నాయని నూరిపోయడం వంటివి చేసేవారు. స్నేహితులు, కుటుంబ సభ్యుల నుండి బాధితులను దూరం చేసి, కేవలం ఈ ముఠా సభ్యులే వారికి ఆత్మీయులనే భావన కల్పించడం వంటి చర్యలకు పాల్పడ్డారు.

**మోటివేషన్ పేరుతో అంతర్జాతీయ కుట్ర**

కంపెనీ ప్రమోషన్లు లేదా టూర్ల పేరుతో ఈ అమ్మాయిలను విహారయాత్రలకు తీసుకెళ్లేవారు. అక్కడ మలేషియా వంటి దేశాల నుండి వచ్చిన వ్యక్తులతో ప్రత్యేకంగా మోటివేషనల్ స్పీచ్‌లు ఇప్పించేవారు. ఇస్లాం మాత్రమే గొప్పదని, హిందువులు కాఫిర్లని వారి మెదళ్లలో విషం నింపేవారు. క్రమంగా వారిని హిజాబ్ ధరించేలా, కల్మా నేర్చుకునేలా ఒత్తిడి తెచ్చేవారు. ఈ ప్రక్రియలో వినని వారిపై లైంగిక దాడులకు పాల్పడి, ఆ వీడియోలను చిత్రీకరించి బ్లాక్ మెయిల్ చేసేవారనే దిగ్భ్రాంతికర విషయాలు పోలీసు విచారణలో బయటపడ్డాయి.

**కుటుంబాలకు దూరం చేసి..**

ఈ ముఠా ప్రధాన లక్ష్యం బాధితులను తమ మూలాల నుండి వేరు చేయడం. హిందూ అమ్మాయిలకు కుటుంబంతో ఉండే అనుబంధాన్ని బలహీనతగా మార్చుకుని, తల్లిదండ్రులపై వ్యతిరేకత పెంచేవారు. ఒకసారి మతం మారిన తర్వాత వారిని శాశ్వతంగా మలేషియాకు తరలించేందుకు పాస్‌పోర్టులు కూడా సిద్ధం చేశారు. సమయానికి పోలీసులు జోక్యం చేసుకోకపోయి ఉంటే, ఇప్పటికే చాలామంది దేశం దాటిపోయి ఉండేవారు.

**వెలుగులోకి నిధా ఖాన్ అసలు స్వరూపం**

ఫిబ్రవరిలో రంజాన్ సమయంలో ఒక ఉద్యోగిని రహస్యంగా ఉపవాసం ఉండటాన్ని గమనించిన ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై నాసిక్ పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. మహిళా కానిస్టేబుళ్లు హౌస్ కీపింగ్ స్టాఫ్‌గా మారువేషంలో టీసీఎస్ కార్యాలయంలో చేరి, నెల రోజుల పాటు నిఘా పెట్టారు. ఈ ఆపరేషన్‌లో హెచ్ఆర్ నిధా ఖాన్ అసలు ముఖం బయటపడింది. బాధితులు గతంలో ఆమెకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడమే కాకుండా, ఆమెకు ఢిల్లీ బాంబు పేలుళ్ల కుట్రదారులతో కూడా సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక దర్యాప్తులో తేలడం సంచలనం సృష్టించింది.

**ఎంతో యువతకులు ముఠా బారిన**

సుమారు 50 మంది అమ్మాయిలు ఈ ముఠా బారిన పడగా, ప్రస్తుతం 9 మంది ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేశారు. కార్పొరేట్ రంగంలో అత్యున్నత స్థానాల్లో ఉండి, సమాజంలోని అమాయక ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్న ఈ 'జిహాదీ మాఫియా' ఉదంతం పట్ల యావత్ దేశం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. విద్యావంతులు, ఉద్యోగస్తులు కూడా ఇలాంటి కుట్రలకు పాల్పడటం సామాజిక భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**అప్రమత్తత అవసరం**

ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి వ్యవస్థీకృత కుట్రలను అరికట్టాలంటే హిందూ సమాజం, ముఖ్యంగా యువతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచడంతో పాటు, మైనర్లు ఇలాంటి ప్లాట్‌ఫారమ్‌లకు దూరంగా ఉండేలా చూడాలి. ప్రభుత్వాలు కూడా ఈ మత మార్పిడి ముఠాలను సమూలంగా ఏరివేసేందుకు అత్యంత కఠినమైన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని జీవితాలను చిదిమేస్తున్న ఈ కిరాతక శక్తులను నిలువరించకపోతే, కార్పొరేట్ వ్యవస్థలతో పాటు సామాజిక భద్రత కూడా ప్రశ్నార్థకంగా మారుతుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

# డీలిమిటేషన్‌తో మహిళా బిల్లును ముడిపెట్టడంతోనే విఫలం : కవిత

- మహిళా రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని విమర్శ
- ఓబీసీ లెక్కల ఆధారంగా కోటాలు ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్ 8 (సిరి న్యూస్):**

మహిళా రిజర్వేషన్ల బిల్లును డీలిమిటేషన్ బిల్లుతో అనుసంధానం చేయడమే లోక్‌సభలో అది నిలవకపోవడానికి కారణమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. మహిళల హక్కుల విషయంలో బీజేపీ ప్రభుత్వం స్పష్టమైన వైఖరి లేకుండా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు.

2027 జనగణనలో ఓబీసీలను ప్రత్యేకంగా లెక్కించి, ఆ గణాంకాల ఆధారంగా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లపై నిజమైన సంకల్పం ఉంటే బిల్లును వేరుగా తీసుకురావాల్సిందని, కానీ ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తాయని తెలిసినా రెండు బిల్లులను కలిపి తీసుకురావడం రాజకీయ ఉద్దేశ్యంతో చేసిన చర్యేనని ఆమె వ్యాఖ్యానించారు.

కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభ సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి దానిని జనగణనకు అనుసంధానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం 2011 జనగణన ఆధారంగా అమలు చేస్తామని చెప్పడం మహిళలను మరోసారి నిరాశపరిచినట్టేనని పేర్కొన్నారు.



దేశవ్యాప్తంగా మహిళలు ఈ పరిణామాలను గమనించాలని, మహిళల హక్కుల విషయంలో మోసపూరిత రాజకీయాలకు తావు ఇవ్వకూడదని కవిత పిలుపునిచ్చారు.

## లక్ష్యాన్ని సాధించే మార్గాలు కూడా మంచివే కావాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 17 8 (సిరి న్యూస్):**

లక్ష్యం మాత్రమే కాదు.. ఆ లక్ష్యాన్ని సాధించే మార్గాలు కూడా మంచివే కావాలి అని మహాత్మా గాంధీజీ చెప్పిన ఆలోచన ప్రతి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి మార్గదర్శకం కావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివ ద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల అంశంపై లోక్‌సభలో శుక్రవారం జరిగిన పరిణామాలు బీజేపీ కపట నీతిని బహిర్గతం చేశాయని విమర్శించారు. మహిళల సాధికారతపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే సింపుల్ మెజారిటీతోనే రిజర్వేషన్లను అమలు చేసే అవకాశం ఉన్నప్పటికీ కావాలని డీలిమిటేషన్ అంశాన్ని జోడించి బిల్లును సంక్లిష్టం చేశారని మండిపడ్డారు. ఇది మహిళల హక్కులను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం కాదని, రాజకీయ లాభాల కోసం తీసుకున్న నిర్ణయం మాత్రమేనని స్పష్టమవుతోందన్నారు.

# తేజస్వీ వ్యాఖ్యలపై తెలంగాణ ఎంపీల నిరసన

- వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్
- క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎంపీల నినాదాలు
- బీజేపీ కార్యాలయం ముట్టడించిన బీఆర్ఎస్వీ నేతలు




**న్యూఢిల్లీ/హైదరాబాద్:**

తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. తెలంగాణ ఉద్యమాన్ని అవమానించే వ్యాఖ్యలు చేయొద్దని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆయన వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగానూ నినాదాలు చేశారు.

తరువాత లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కాంగ్రెస్ ఎంపీలు స్పీకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చినట్లు ఎంపీలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు గతంలో బీజేపీ నేతలు కూడా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తూ, పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ ఎంపీలు విమర్శించారు. మరోవైపు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించకపోవడంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ కార్యాలయాన్ని బీఆర్ఎస్వీ నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా బీజేపీ యువజన విభాగం కార్యకర్తలు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకున్న పోలీసులు బీఆర్ఎస్వీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవ తీసుకుని లోక్‌సభ స్పీకర్‌ను కలిసి తేజస్వీ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. తేజస్వీ సూర్యపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణను కించపరిచే వ్యాఖ్యలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సభ్యత్వాన్ని రద్దు చేయాలని కూడా కొన్ని వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కొంపల్లిలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు.పట్టించుకునే నాధుడే కరువు





**కొంపల్లి,ఏప్రిల్.17(సిరి న్యూస్).**

కొంపల్లి మున్సిపాలిటీ నుండి గ్రేటర్ వరకు పయనించిన సమస్యలు మాత్రం కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయి.కొంపల్లి డివిజన్ పరిధిలోని జయభేరి కాలనిలో నిత్యం వందలాది ప్రయాణం చేస్తూ అక్కడే ఉన్న పాఠశాల బస్సులు మరియు కాలనీవాసులు ప్రయాణిస్తున్న దారిలో డ్రైనేజ్ పొంగిపోవడంతో ప్రయాణికులు దుర్వాసనకు ముక్కులు మూసుకొని ప్రయాణం చేస్తున్నారు.వేలాది కోట్ల రూపాయలతో కొంపల్లిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న నాయకులు మరియు అధికారులు ఈ డ్రైనేజీపై కన్నెత్తి కూడా చూడటం లేదు.గప్పాలు చెప్పుకొని కాలయాపన చేస్తున్న అధికారులు వెంటనే స్పందించాలని దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.జయభేరి కాలనీల్లోని నెలకొన్న ఈ సమస్యపై కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేయగా తూతూ మంత్రంగా సమాధానం చెప్తూ పొంగుతున్న డ్రైనేజి పై చర్యలు మాత్రం తీసుకోవడం లేదని మండిపడుతున్నారు,వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులను కాలనీ వాసులు కోరారు.

## 98%తో మెరు స్కూల్ టాపర్ దీత్యకు సత్కారం



**రామచంద్రపురం, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):**

సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షల్లో 98 శాతం మార్కులు సాధించి మెరు ఇంటర్నేషనల్ స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థిని దీత్యను ఘనంగా సత్కరించారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మల్లెపల్లి రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆమెకు అభినందనలు తెలుపుతూ సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లెపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, దీత్య సాధించిన విజయం ఆమె కృషి, పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.అలాగే దీత్య తల్లిదండ్రులు శ్రీ గోపాల కృష్ణ, శ్రీమతి స్వప్నలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లో కూడా రాణిస్తూ దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం, ప్రతాప్, అశోక్, ప్రసన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారతినగర్ అభివృద్ధి పనులపై కమిషనర్ ను కలిసిన సింధు

**రామచంద్రపురం, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):**

భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను కలిసి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.బాంబే కాలనీ కమ్యూనిటీ హాల్‌కు ధర నిర్ణయం, ఎంఎంటీఎస్ నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రోడ్డుకు బడ్జెట్ కేటాయింపు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పెండింగ్ పనులు, ఓల్డ్ ఎంఐజీ కాలనీలో స్పోర్ట్స్



ఫైల్‌కు బడ్జెట్ కేటాయింపు వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ సృజన హామీ ఇచ్చినట్లు సింధు ఆదర్శ్ రెడ్డి తెలిపారు.

## గీతం విశ్వవిద్యాలయంలో 'సాధన-2026'

**రామచంద్రపురం, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డ్యాన్స్ స్టూడియోలో శుక్రవారం 'సాధన-2026' కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. హైదరాబాద్ లోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ పరిధిలో లలిత, ప్రదర్శన కళల విభాగం విద్యార్థులు తమ ప్రతిభను



ప్రదర్శించారు.సెమిస్టర్ చివరి ప్రాక్టికల్ పరీక్షలలో భాగంగా విద్యార్థులు కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి, థియేటర్ మరియు లలిత కళల విభాగాల్లో ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. తమ అభ్యాసాన్ని, కళాత్మక ఎదుగుదలను ప్రతిబింబించేలా విద్యార్థులు అద్భుతమైన వేదిక ప్రదర్శనలు అందించారు.కూచిపూడి విభాగానికి డాక్టర్ వై. లలిత సింధూరి, వైష్ణవి ప్రతివాది మార్గదర్శకత్వం వహించగా, భరతనాట్యం ప్రదర్శనలకు అంజు అరవింద్ మార్గదర్శకత్వం వహించారు. నాటక కళల ప్రదర్శనలకు డాక్టర్ శ్యామ్ ప్రకాష్ నాయకత్వం వహించగా, కర్ణాటక సంగీత విద్యార్థులకు మృదురవళి దర్భ శిక్షణ అందించారు.మృదంగంపై చంద్రకాంత్, వయోలిన్‌పై వాసు అందించిన ప్రత్యక్ష సంగీత సహకారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించగా, విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తాయి.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- **న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి.**
- **తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్.**
- **మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు.**

**రామాయంపేట, ఏప్రిల్ 17(సిరి న్యూస్)**



రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని,అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయని పేర్కొంటూ తెలంగాణ జేఏసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చెందిన ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఇవే కాకుండా న్యాయ బద్దమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదని,ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయ బద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాడు మండల కేంద్రాలలో , తహశీల్దార్లకు వినతి పత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరి గింది.తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు. జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి.

**హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి.లో**

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి.2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయా లి.పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.ఈ కార్యక్ర మంలో మండల డిప్యూటీ తాసిల్దార్ నవీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గౌస్, జూనియర్ అసిస్టెంట్ కార్తీక్, మరియు GPO లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- **టీజీఈజెఎసి రాష్ట్ర నాయకుడు చల్లా లక్ష్మణ్**

**మెదక్ఏప్రిల్,17(సిరిన్యూస్)**



ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం లో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని టీజీఈజెఏసి రాష్ట్ర నాయకులు చల్ల లక్ష్మణ్ పేర్కొన్నారు.టీజీఈజెఏసి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లచ్చిరెడ్డి వొడ్నాల రాజశేఖర్ పిలుపుమేరకు శుక్రవారం మెదక్ ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టీజీఈజేఏసీ రాష్ట్ర నాయకులు చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు,రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్లుల విడుదల చేయాలన్నారు.హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలనీ,సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానం అమలు,పరచి పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలనీ మండిపడ్డారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు,ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని అన్నా రు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఎంప్లాయిస్ జా యింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ)జిల్లా నాయ కులు స్వరూప రాణి, బాల్ శెట్టి రేఖా, నర్సిములు, అల్లం ఆంజనేయులు, భద్రయ్య,లింగం, మాధవరెడ్డి,మెరుగు నరేందర్, సత్యనారాయణ, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీబీ ఉద్యోగుల ఇన్సెంటివ్ రికవరీ నిర్ణయంపై నిరసన

**రామాయంపేట, ఏప్రిల్ 17(సిరి న్యూస్ )**



టీసీసీబీఈఎ పిలుపు మేరకు మెదక్ జిల్లా డీసీసీబీ యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు గురువారం, శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. బ్యాంకు పని వేళలకు అతీతంగా అహర్నిశలు శ్రమించి బ్యాంకుల వ్యాపారాభివృద్ధి కోసం కృషి చేసిన ఉద్యోగుల శ్రమను గుర్తించి మేనేజ్‌మెంట్, పాలకవర్గం గత కొన్ని సంవత్సరాలకు సంబంధించి ఇన్సెంటివ్‌లను మంజూరు చేశాయి. అయితే ఇటీవల జరిగిన హెచ్ఎల్‌సి సమావేశంలో ఉద్యోగుల జీతాల నుండి చెల్లించిన ఇన్సెంటివ్‌ను తిరిగి వసూలు చేయాలని నిర్ణయించడంపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇన్సెంటివ్‌పై అప్పటికే చెల్లించిన ఇన్‌కమ్ టాక్స్‌ను కూడా పరిగణనలోకి తీసుకోకుండా మొండిగా వసూలు చేయడం వల్ల ఉద్యోగులు తీవ్రమైన ఆర్థిక మరియు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం ఉద్యోగుల కృషిని గౌరవాన్ని అవమానించే చర్య అని పేర్కొంటూ డీసీసీబీ ఉద్యోగులకు మంజూరైన ఇన్సెంటివ్ మరియు ఎక్స్‌గ్రేషియా రికవరీ నిర్ణయాన్ని యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని మెదక్ జిల్లా యూనిట్ డిమాండ్ చేసింది. ఈ రోజు ఉద్యోగులందరూ తమ ఐక్యతను చాటుతూ బ్యాడ్జిలు ధరించి భోజన విరామ సమయంలో కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్ మరియు కార్యదర్శి పవన్ పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మరియు వెంకటేశంతో పాటు రాజు మరియు రమేష్ ఇంకా జిల్లాలోని బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇళ్ల మధ్య కాలుష్య కొరలా

- **ఎస్టీపీ ప్లాంటు నిర్ణయంపై పాండురంగారెడ్డి ఫైర్**
- **నివాసాల మధ్య ఎస్టిపి వద్దు**
- **మా ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు**
- **ఎస్ టి పి ప్లాంట్ స్థలాన్ని మార్చాల్సిందే**
- **లేదంటే ఉద్యమం చేస్తాం**
- **మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**అమీన్ పూర్ ఏప్రిల్ 17 సిరి న్యూస్**



అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని రెండు డివిజన్లో కలిపి అమీన్ పూర్ , బీరంగూడ సర్వేనెంబర్ 993 ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తున్న ఎస్టిపి సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ప్రభుత్వ నిర్ణయం వెంటనే వెనక్కు తీసుకోవాలి అని మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ… రెండు వందల పైచిలుకు కాలనీలు ఉన్నటువంటి అమీన్పూర్లో ఈ యొక్క ఎస్ టి పి ప్లాంటును ఏర్పాటు చేయొద్దని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ భూముల్లో ఆఫీసులు కట్టండి మురుగునీటి ప్లాంట్లు కాదు అని హెచ్చరించారు కొందరి స్వార్థం కోసమే ఎస్ టి పి ప్లాంట్ ప్రయత్నాలు అని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాలు సరైన సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి వాటి కోసం ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు. నివాసాల మధ్య మురుగునీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణం దెబ్బతినడమే కాకుండా స్థానిక ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ ,ఉపేందర్ రెడ్డి , తిరుమల్ రెడ్డి,రుష్యంత్ రెడ్డి, లక్ష్మణ్ , కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరించాలి

- పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలి
- సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో గ్రామాలలో డ్రింకింగ్ వాటర్ సమస్యలను నిర్మూలించాలి
- ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ సమన్వయంతో గ్రామంలో సుపరిపాలన అందించాలి
- 15వ ఆర్థిక సంఘం విధుల వినియోగంపై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు వర్క్ షాప్ నిర్వహణ
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్ ఏప్రిల్,17(సిరిన్యూస్)

పంచాయతీరాజ్ చట్టంలో నిబంధనలకు లోబడి గ్రామ పాలన కొనసాగాలని ప్రతి సర్పంచ్ గ్రామానికి లీడర్ గా వ్యవహరించాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు 15 ఆర్థిక సంఘం నిధుల వినియోగం పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా వినియోగించి గ్రామా అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలన్నారు. జిల్లాలోని గ్రామపంచాయతీలు మోడల్ గా తీర్చిదిద్దాలని, గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులపై దృష్టి సారించాలన్నారు, అంగన్వాడీ బిల్డింగ్స్, జిపి బిల్డింగ్స్ లేని గ్రామాలకు నూతన బిల్డింగ్స్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రత్యేక అధికారి, పంచాయతీ సెక్రెటరీ సర్పంచ్ సమన్వయంతో గ్రామ పంచాయతీలో పనులు సవ్యంగా నడవాలన్నారు. గ్రామాల్లో సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని 15 ఆర్థిక సంఘం నిధులను అన్ని గ్రామాలకు ప్రభుత్వం అందించిందని ,వాటితో గ్రామాల్లో సమస్యలు లేకుండా ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు. నిధుల వినియోగంలో అక్రమాలకు తావులేదన్నారు. నిధులు సక్రమంగా వినియోగించక పోతే ,అక్రమాలు జరిగితే సర్పంచ్ , కార్యదర్శుల పై చర్యలకు వెనకాడబోమని హెచ్చరించారు. గ్రామాల్లో త్రాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ఈ.ఈ మిషన్ భగీరథ ఇంట్రా సంపత్ కుమార్, గ్రిడ్ డి.ఈ నాగభూషణం, డిఎల్పిఓలు సాయి బాబు, తిరుపతి రెడ్డి, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపే లక్ష్యం

- చైర్మన్ కుమార్ గౌడ్
- ఘనంగా అంగన్‌వాడీ చిన్నారుల గ్రాడ్యుయేషన్ వేడుకలు

గుమ్మడిదల, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):



చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంచడంతో పాటు సమాజంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఏడాది కాలంగా నేర్చుకున్న ఆటలు, పాటలు, కథలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అక్షరాస్యత, గణిత అంశాలపై చేసిన ప్రదర్శనలు ప్రత్యేకంగా నిలిచాయి. అంగన్‌వాడీ విద్య పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాలలకు వెళ్లనున్న 20 మంది చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయి. ఇక్కడ పిల్లలకు కేవలం అక్షరాలు మాత్రమే కాదు, మంచి అలవాట్లు, సామాజిక విలువలు, క్రమశిక్షణ, సృజనాత్మకత కూడా నేర్పిస్తున్నారన్నారు. చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందిస్తూ, సమాజంపై అవగాహన కల్పించడం అంగన్‌వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యం సూచించారు. ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. మాటల్లో కాదు, ఆచరణలోనే అభివృద్ధిని చూపిస్తూ ఈ కేంద్రాలను మరింత బలోపేతం చేయడంతోపాటు ప్రతి చిన్నారి మంచి పౌరుడిగా ఎదగాలని, వారి భవిష్యత్తు ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ జయరాం నాయక్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, కౌన్సిలర్లు ఆకుల మాధవి, కత్తుల రమేష్, శ్రీచూర్ణం చక్రపాణి, సురభి కుమార్ గౌడ్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, అంగన్‌వాడీ సూపర్వైజర్ కవిత, టీచర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి గ్రామాన్ని విద్యలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

- సర్పంచ్ దండెం ఆదర్శ్

వెల్దుర్తి ఏప్రిల్ 17,(సిరి న్యూస్):




శుక్రవారం వెల్దుర్తి మండలంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి యందు ముందస్తు బడిబాట కార్యక్రమన్ని వెల్దుర్తి గ్రామ సర్పంచ్ దండెం అదర్శ్, గ్రామ ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్, వార్డు సభ్యులు మహేందర్ అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఇట్టి బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ అదర్శ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం విద్య ఎంతో ముఖ్యమైనది. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలను వినియోగించుకొని మీ పిల్లలను తప్పక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించ గలరని తెలియజేయడం జరిగింది. గ్రామ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ చదువు మాత్రమే పిల్లల జీవితాన్ని వెలుగులోకి తీసుకువస్తుందని, కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించగలరని తెలియజేయడం జరిగింది. వార్డు సభ్యులు మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయవలసిందిగా తెలియజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు మాత్రమే కాదు, వారి జీవితాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం కూడా. ఈ నేపథ్యంలో వెల్దుర్తి మండలంలోని మన పీఎం శ్రీ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యతోపాటు కరాటే, యోగ, డ్రాయింగ్, సంగీతం,చేతిరాత పై శిక్షణ కార్యక్రమాలు, గణిత మరియు సైన్స్ ప్రాజెక్ట్స్ కార్యక్రమాలు, విహారయాత్రలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి క్రమశిక్షణ కార్యక్రమాలు, అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉదయం పాలు, అల్పాహారము మరియు రాగి జావా అలాగే ప్రభుత్వం అందిస్తున్న 21 వస్తువులతో కూడిన ఒక కిట్టును ప్రతి విద్యార్థికి అందజేయడం జరుగుతుంది.కాబట్టి ఇలాంటి మంచి అవకాశాన్ని వెల్దుర్తి గ్రామ ప్రజలు మరి పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకొని తమ పిల్లలను మా పీఎం శ్రీ వెల్దుర్తి పాఠశాలలో చేర్పించగలరని, ప్రభుత్వ నాణ్యమైన విద్యను పొందాలని మనందరం కలసి కృషి చేయాలి. తెలియజేయడం జరిగింది. ఈ ర్యాలీలో భాగంగా గ్రామంలో ర్యాలీగా వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ గ్రామంలోని వార్డు సభ్యులై నటువంటి హనుమద్రి రంగమ్మ , తల్లిదండ్రులను కలిసి కరపత్రాలను పంచుతూ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేలాగా బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠ శాలలోని ఉపాధ్యాయ బృందం వెంకటస్వామి, శ్రీనివాసరావు, నరసిం హారెడ్డి, చార్లెస్, అర్చన, అమూల్య, జయసుధ, శైలజ, సునీత, వెంకటరెడ్డి, ధనరాజ్, విజయ మోహన్, రేణుకాదేవి, ప్రశాంతి, రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ ఏప్రిల్ 17 (సిరి న్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా మండలంలో 50 మందికి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోమంది పేదవారు ఇండ్లు లేక పూరి గుడిసెలో రేకుల షెడ్లలో కూలిపోయిన పెంకుటి ఇండ్లులో నివాసంలో ఉంటూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని మొదటి విడతలో 50 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినవి సకాలంలో ఇల్లు. నిర్మించుకోవాలని రెండవ విడుతలో మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భోగశేఖర్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



రామచంద్రపురం, ఏప్రిల్ 17, (సిరి న్యూస్):

గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, శ్రీవారి ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రాంతం మరింత అభివృద్ధి సాధించాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ దర్శనంలో విజయ్ కుమార్, అశోక్, చంద్రశేఖర్తో పాటు ఎమ్మెల్యే సోదరుడి కుమారుడు గూడెం సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# తెల్లాపూర్ లో హిందూ సమ్మేళనానికి ఇంటింటి ప్రచారం



రామచంద్రపురం, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):

తెల్లాపూర్లో ఈ నెల 25న శనివారం వీరభద్ర ఆలయంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ మల్లేపల్లి బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మహిమ అంకురాలు, మైహోమ్ అంకుర ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ఉదయం 9 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందని, హిందూ బంధువులందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో శ్రీధర్, వేణుగోపాల్ గౌడ్, ప్రేమ్ సాగర్ రావు, అరుణ్ రెడ్డి, శ్రీశైలం, సత్యనారాయణ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసన

- అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

రామచంద్రపురం, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):

పార్లమెంట్‌లో తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా–పాకిస్తాన్




విభజనతో పోల్చడాన్ని సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టీయూసీ, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోలుకూరి నరసింహారెడ్డి తీవ్రంగా ఖండించారు.పటాన్‌చెరు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన చేపట్టి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాలిక ఉద్యమ ఫలితంగా ఏర్పడిందని తెలిపారు.బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు–కార్మిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో సంజీవరెడ్డి, మతిన్, చంద్రమౌళి, రతన్ సింగ్, ఆశి రెడ్డి, శ్రీనివాస్, రాజేష్, రవి సింగ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెరువుల వినియోగం పై అవగాహన




కొల్చారం ఏప్రిల్ 18 (సిరి న్యూస్)

మండల కేంద్రమైన కూల్చారం గ్రామంలో శుక్రవారం నాడు రైతులకు ఎరువుల వినియోగం పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా kvk శాశ్రావెత్త Dr. Ravi kumar గారు రావటం జరిగింది. రైతులకు అధిక మొత్తదులో యూరియా మరియు DAP వాడమకం వనాల భూమి సారం కోల్పోయి పంట దిగుబడి తాగుతుంది అందువలన రైతులు పచ్చిరొట్టె ఎరువులు మరియి జీవన ఎరువులు వాడకం వాటి పానీతిరును క్లప్తంగా వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ mao, aeo రైతులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీచేసిన


## శాసనసభ్యురాలు సునీత రెడ్డి




**వెల్దుర్తి,ఏప్రిల్ 17,(సిరి న్యూస్):**

వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 43 మంది అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి స్వయంగా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద కుటుంబాలకు స్వంత గృహం కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమస్యల సాధన కొరకు తాసిల్దార్ కు వినతిపత్రం



**మాయంపేట, ఏప్రిల్ 17(సిరి న్యూస్)**

TGEJAC రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం నాడు రామయంపేట మండల తాసిల్దార్ రజనీకుమారికి ఉద్యోగుల సమస్యల సాధనల కొరకు మెమొరండం సమర్పించడం జరిగింది. ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న అన్ని డి. ఏ లను విడుదల చేయాలని, పి.ఆర్.సిని తక్షణమే ప్రకటించి జూన్ రెండో తేదీ కల్లా అమలుపరచాలని డిమాండ్ చేయడం జరిగింది, కొత్త పెన్షన్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు.ఇట్టి కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు రొడ్డ ఉమామహేశ్వర్ ప్రధాన కార్యదర్శి బాజా సిద్ధరాములు జిల్లా కార్యవర్గ సభ్యుడు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మన్నె వెంకటస్వామి మన్నె గోపాల్ మానేటి సంతోష్, మానేటి సతీష్, శ్రీనివాస్ రెడ్డి నవీన్ గౌడ్ సాయి చందర్, రేణుక మేడం అపర్ణ మేడం, జి పి ఓ లు డిప్యూటీ తాసిల్దార్లు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా రుద్ర హోమం

- భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వైభవం



**గుమ్మడిదల, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):**

భద్రకాళి సహిత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా రుద్ర హోమ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని హోమగుండంలో నిర్వహించిన ఈ రుద్ర హోమంలో ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్చారణల నడుమ యజ్ఞకార్యాలు నిర్వహించబడ్డాయి. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో ప్రతి అమావాస్య రోజున రుద్ర హోమ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు పౌర్ణమి సందర్భంగా చండీ హోమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ హోమ కార్యక్రమాల్లో ఎవరైనా భక్తులు పాల్గొని పూజలు చేయించుకోవచ్చని పేర్కొన్నారు.అమావాస్య సందర్భంగా నిర్వహించిన ఈ రుద్ర హోమం ద్వారా శాంతి, ఆయురారోగ్యాలు కలుగుతాయని అర్చకులు తెలిపారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సోమయ్య అర్చకులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలు వెంటనే సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా జేఏసీ చైర్మన్ దొంత నరేందర్

**మెదక్ ప్రతినిధి, ఏప్రిల్17(సిరి న్యూస్)**



ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలన్నీ సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా ఉద్యోగ ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ దొంత నరేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ కాంప్లెక్స్ లోనే తెలంగాణ తల్లి విగ్రహం వద్ద భోజన విరామ సమయంలో భాగస్వామ్య సంఘాలతో కలసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న మూడు విడతల కరువుభత్యాలు మాత్రమే విడుదల చేశారని నూతన ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న ఐదు విడతల కరువు భత్యంతో పాటు గత ప్రభుత్వం 5శాతం మధ్యంతర భృతి తో పిఆర్సి కమిషన్ వేసిందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పె రివిసన్ కమిషన్ పై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే కమిటీ నివేదిక తెప్పించుకొని వెంటనే 51 శాతం ఫిట్మెంట్ ప్రకటించాలని తెలియజేశారు. ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న 13వేల కోట్ల బకాయిలు యుద్ధ ప్రతిపాదకన విడుదల చేయాలని విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వం నుండి తమ సొంత డబ్బులు విడుదల కాక మనోవేదన చెంది అనారోగ్యంతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల వేతనం నుండి 1.5శాతం ప్రభుత్వం నుండి 1.5శాతం భాగస్వామ్యంతో మూల నిధి ఏర్పాటు చేసి ఉద్యోగుల ట్రస్టు ద్వారా నగదు రహిత ఆరోగ్య కార్డులు జారీ చేస్తామని అనేక సమావేశాలు నిర్వహించి కాలయాపన చేయడం తగదన్నారు. నూతన ప్రభుత్వం సాధారణ ఎన్నికల ముందు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉద్యోగులపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఉద్యోగుల నిరసన నినాదాలతో కలెక్టరేట్ కార్యాలయం దద్దరిల్లిపోయింది. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలసి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ విట్టల్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ట్రేస, పి ఆర్ టి యు, ఎస్ టి యు, యుటిఎఫ్, టిపిటిఎఫ్, టి టి యు, క్లాస్ ఫోర్త్, విశ్రాంత ఉద్యోగులు, డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ గౌడ్, సతీష్ రావు, రాజగోపాల్ గౌడ్, పద్మారావు, యాదగిరి, శివయ్య, ప్రసాద్, శ్యాంసుందర్, చరణ్ సింగ్, సౌమ్య నాయక్, నరేష్ కుమార్, వెంకట్రామిరెడ్డి, రిజ్వానలీ, గోలి కుమార్, సాంసన్ జయకర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కిషన్, తంస రాష్ట్ర అధ్యక్షులు శ్రీహరి, టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, జిల్లాసహా అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు పజిలుద్దీన్, రఘునాథరావు, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు సతీష్, రామాయంపేట యూనిట్ అధ్యక్షులు ప్రభాకర్, ఏడుపాయల వనదుర్గ కార్యదర్శి ప్రశాంత్, సేర్ప్ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి చంద్రహాస్, సహా అధ్యక్షుడు శ్రీకాంత్ కోశాధికారి లింగప్ప, ఉద్యోగ సంఘ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, సురేష్, విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు జగదీష్ చంద్ర, సత్యనారాయణ సాయిబాబా, రమేష్ బాబు, నరేందర్, సునీల్, మధుసూదన్, తదితర భారీ ఎత్తున ఉద్యోగులు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడం గొప్ప సేవ

- బొంతపల్లిలో చలివేంద్రం ప్రారంభం
- సేవా కార్యక్రమాలకు ప్రశంసలు

**గుమ్మడిదల, ఏప్రిల్ 17 (సిరి న్యూస్ ):**



గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో గిద్దె రాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సేవే లక్ష్యంగా సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న ట్రస్ట్ సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు అందించే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందించడమే కాకుండా, ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందిస్తే గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ సభ్యుల సేవాభావం ప్రశంసనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చిమ్ముల సంధ్య రెడ్డి, వార్డు కౌన్సిలర్ లు గిద్దె విజయలక్ష్మి, ఆకుల మాధవి చూర్ణం చక్రపాణి, రాజిరెడ్డి, కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, వెంకట్రామిరెడ్డి, హుస్సేన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు.!






- ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ రిటైర్డ్ డిజిపి జితేందర్ దంపతులు!!

**శివంపేట్ ఏప్రిల్ 17 ( సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలో నిర్మితమైన శ్రీ భగలాముఖి శక్తిపీఠం.భారతదేశ నలుమూలల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి శ్రీ భగలాముఖి శక్తి పీఠం అమ్మవారి యొక్కవిశిష్టలు తెలుసుకొని అనేకమంది భక్తులు ప్రతినిత్యం ప్రజలు భారీ సంఖ్యలో ప్రతినిత్యం అమ్మవారిని దర్శించుకోవడం కోసం రావడం జరుగుతుంది.అమ్మవారి ప్రీతి పాత్రమైన రోజుఅమావాస్య కావడం సందర్భంగా శ్రీ భగలాముఖి అమ్మవారి వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారి సన్నిధిలో వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలునిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ రిటైర్డ్ డిజిపి జితేందర్ దంపతులు విచ్చేశారు. అమ్మవారి ప్రాంగణంలోని యాగశాలలో వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున యజ్ఞం పాల్గొనగా ఆలయ ట్రస్టు చైర్మన్ ఉపాసకులు బ్రహ్మశ్రీ శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వరశర్మ పండితులు భగలాముఖి అమ్మవారికి మహా మంత్రహవనం మహాపూజ అర్చన పంచామృతలతో అభిషేకం హరిదార్చన హవనం పూర్ణాహుతితో విశేష పూజలు చేశారు.వచ్చిన భక్తులకు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి యొక్క విశేషాలు తెలియజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.అమావాస్య సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కీర్తిశేషులు పబ్బ రామమ్మ అంజయ్య గుప్త వారి స్మారకార్థం కుటుంబ సభ్యులు పబ్బ స్వరూప రమేష్ గుప్త అన్నదాన కార్యక్రమాన్ని వచ్చిన భక్తులకు అన్నప్రాసద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నరేందర్ గౌడ్, సి ఐ రంగ కృష్ణ,శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, నర్సాపూర్ ఎస్సై రంజిత్ రెడ్డి, శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మరియు స్థానిక గ్రామ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ముదిరాజ్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మరియుపీఎంజి యువసేన సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 వరకు పిఆర్‌సీ అమలు చేయాలి

- నల్ల బ్యాడ్జీలతోతహసీల్దారు కార్యాలయం ముందు నిరసన
- పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల మాణయ్య

**జోగిపేట, ఏప్రిల్ 17,(సిరి న్యూస్):**



ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 వరకు పీఆర్‌సీని అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఆకుల మాణయ్య డిమాండ్ చేశారు. టి జి ఈ జేఏసీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్రవారం ఉద్యోగ ఉపాధ్యాయులు లంచ్ అవర్స్ లో 40 బ్యాడ్జీలు ధరించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పెండింగ్ బిల్లులను 2 విడతల్లో చెల్లించాలన్నారు. మే 1 నుండి హెల్త్ కార్డు ఇవ్వాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. అనంతరం తహసిల్దార్ మధుకర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండలం అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎస్. నరోత్తం కుమార్, రాజమల్లు, మండల విద్యాధికారి బండి కృష్ణ, అర్బన్ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, రూరల్ కార్యదర్శి మయాచారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్, రాష్ట్ర భాద్యులు అనిల్ కుమార్ , మంజ్యా నాయక్, మహేష్ కుమార్ చారి, చంద్ర శేఖర్, జనార్దన్ రెడ్డి, సుభాష్, శకుంతల, రజిత, జిల్లా బాధ్యులు , మండల బాధ్యులు , ప్రాథమిక సభ్యులు, ఉద్యోగస్తులు మహేందర్ రెడ్డి, పాండు, అజీమ్ ఉన్నిసా, నికిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు 11% రిజర్వేషన్లు కల్పించాలి

- కుల గణన నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు పెంచాలి
- ఎం రేవంత్ రెడ్డి తక్షణ నిర్ణయం తీసుకోవాలి
- 9% రిజర్వేషన్‌తో మాదిగలకు అన్యాయం జరిగింది
- పేదరిక నిర్మూలనకు ప్రత్యేక పథకాలు అవసరం
- ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ



**సంగారెడ్డి, ఏప్రిల్ 18 (సిరి న్యూస్):**

మాదిగల జనాభా శాతానికి అనుగుణంగా 10 నుంచి 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మంజీరా హోటల్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. కుల గణన నివేదికలో మాదిగల జనాభా సుమారు 10.3 శాతంగా తేలిందని, దీనికి తగ్గట్లుగా ఎస్సీ వర్గీకరణలో రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. మంద కృష్ణ మాదిగ గతంలో లేవనెత్తిన డిమాండ్లు కుల గణన నివేదికతో నిజమయ్యాయని పేర్కొన్నారు. గతంలో 9 శాతం రిజర్వేష న్‌ను స్వాగతించిన వారు మాదిగల పట్ల అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పుడు వచ్చిన గణాంకాల ఆధారంగా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని న్యాయం చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. మాదిగలు రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గంగా ఉన్నప్పటికీ ఇంకా రాజకీయ, సామాజికంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో కూడా ఎన్నో కులాలు ప్రజాప్రతినిధులుగా ఎదగలేక పోతున్నాయని తెలిపారు. ప్రభుత్వరంగ నియామకాల్లో మాదిగలకు 11 శాతం వాటా కేటాయించాలని, వారి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూమిలేని నిరుపేదల్లో మాదిగలే అధికంగా ఉన్నారని, వారి పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేయాలని సూచించారు. అలాగే శాసనమండలి, లోక్‌సభ, రాజ్యసభలలో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని మాదిగలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి వినతి

- తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘాల డిమాండ్



**గుమ్మడిదల, ఏప్రిల్ 17 (సిరి న్యూస్):**

రాష్ట్ర స్థాయి సంయుక్త ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు నిరసన కార్యక్రమాల భాగంగా గుమ్మడిదల మండల కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధానంగా వేతన సవరణను అమలు చేయడం, పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఒకేసారి చెల్లించడం, ఉద్యోగులకు ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కార్డులను త్వరితగతిన అందించడం, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయడం వంటి కీలక అంశాలను వినతి పత్రంలో ప్రస్తావించారు. ఈ సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల పిఆర్టియు ప్రధాన కార్యదర్శి పి విజయ్ కుమార్, కార్యదర్శి మురళి,మహిళా కార్యదర్శి ఝాన్సీ రాణి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అప్పి రెడ్డి, టి పి టి ఎఫ్ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, యూనియన్ జిల్లా నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాఠశాలల్లో నిరసన కార్యక్రమాలు పాఠశాల విరామ సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఉపాధ్యాయుడు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు.

# సిఐటీయూ చొరవతో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

- సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం



**మెదక్ ప్రతినిధి,ఏప్రిల్ 17(సిరి న్యూస్)**

సిఐటీయూ చొరవ కార్మికుల ఐక్యమత్యం ద్వారా మెరుగైన వేతన ఒప్పందం సాధ్యమైందని సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం అన్నారు.మెదక్ జిల్లా చేగుంట మండలం చిన్న శివనూరు శివారులోని నియాపోలి పరిశ్రమ కార్మికుల వేతన ఒప్పందం పై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డి వద్ద శుక్రవారం నాడు సంతకాలు పూర్తి అయిన సందర్భంగా ఏ.మల్లేశం మాట్లాడారు. కార్మికుల వేతన ఒప్పందం గడువు 2026 మార్చి 31 తో పూర్తి కాగా ఏప్రిల్ నెలలో యాజమాన్యం తో ఏప్రిల్ 12 వ తేదీన వేతన ఒప్పందం పై చర్చలు జరిగాయన్నారు.ఆ ఒప్పందం ప్రకారం కార్మికులకు నెలకు గరిష్టంగా రూ 7080 వేలు కనిష్టంగా రూ 6 వేల వేతనం పెంపుదల, నెలకు 30 రూపాయల సర్వీస్ వెయిటేజ్, 1982 సిరీస్ ప్రకారం వి.డి. ఏ 7 రూపాయల నుండి 8 రూపాయలకు పెంపుదల, ముగ్గురు క్యాజువల్ కార్మికులను పెర్మనెంట్ చేయడం కోసం ఒప్పందం కుదిరిందన్నారు.జిల్లా లో చాలా పరిశ్రమల్లో నెలల తరబడి చర్చలు జరిగే సాంప్రదాయం ఉండగా సీఐటీయూ ఒకే దఫా చర్చలు చేసి ఒప్పందం చేయడం జిల్లాలోనే రికార్డు అన్నారు.ఇది కేవలం సీఐటీయూ నిజాయితీ,కార్మికుల ఐక్యమత్యం తోనే సాధ్యం అయిందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల ఒక వైపు 12 గంటల పని విధానం,ఉన్న కార్మికుల్నే కాంట్రాక్ట్ కార్మికులు గా మారుస్తుంటే ఉన్న క్యాజువల్ కార్మికులను పర్మినెంట్ చేసే చరిత్ర సీఐటీయూదేనన్నారు. జిల్లాలో అనేక పరిశ్రమల్లో ఎప్పుడో నిర్ణయించిన కనీస వేతనాలు అమలు చేయకపోవడం, ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు.కేంద్రం ప్రభుత్వం పాత చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్స్ తీసుకురావడం ద్వారా ప్రైవేట్ యాజమాన్యాలు మరింత రెచ్చి పోయి కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.హక్కుల కోసం యూనియన్స్ ఏర్పాటు చేసుకుని పోరాడటమే అంతిమ పరిష్కారం అని అన్నారు.పోరాడే కార్మికులకు సీఐటీయు పూర్తి అండగా నిలుస్తుందన్నారు.వేతన ఒప్పందం పై యజమ్యాం తరపున పరిశ్రమ పార్టనర్ దక్షిత్ మోర్, ప్రతినిధి ఆదర్శ్, నియాపోలి ఇండస్ట్రీస్ ఎంప్లాయీస్ యూనియన్ తరుపన సీఐటీయు జిల్లా కార్యదర్శి ఆ యూనియన్ అధ్యక్షులు ఏ.మల్లేశం ,ప్రధాన కార్యదర్శి కె.నవీన్, ఉపాధ్యక్షులు మురళి గౌడ్,సహాయ కార్యదర్శి మహేష్, కోశాధికారి శేఖర్, కార్మిక శాఖ తరపున డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రవీందర్ రెడ్డి సంతకాలు చేశారు. ఐ.డి యాక్ట్ 12(3)ప్రకారం ఈ వేతన ఒప్పందం కాల పరిమితి 2026 ఏప్రిల్ 1 నుండి 2029 మార్చి 31 వరకు ఉంటుందన్నారు.

# నేడు జోగిపేట లో మంత్రి దామోదర్ పర్యటన

**జోగిపేట, ఏప్రిల్ 17, ( సిరి న్యూస్):**

అందోల్-జోగిపేట ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం

**అందోల్:** అందోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ శనివారం భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. సుమారు రూ. 27 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన పలు భవనాలను ప్రారంభించడంతో పాటు, కొత్త ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.

**మంత్రి పర్యటన వివరాలు ఇవే..**

విద్యా, విద్యుత్ రంగాలకు ప్రాధాన్యత..ఉదయం 11 గంటలకు హున్నాపూర్ (శివంపేట్) పాలిటెక్నిక్ కళాశాలలో రూ.43 లక్షల CSR నిధులతో నిర్మించిన వర్క్ షాప్ షెడ్‌ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం 11:30 గంటలకు అందోల్‌లో రూ. 1.80 లక్షల వ్యయంతో నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

**పర్యాటక రంగానికి కొత్త కళ..**



అందోల్ చెరువు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే క్రమంలో ఇప్పటికే చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్, సిమెంట్ రోడ్డు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తోంది. దీంతోపాటు రూ.5 కోట్ల నిధులతో నిర్మించనున్న టూరిజం రెస్టారెంట్‌కు ఉదయం 11:45 గంటలకు మంత్రి శంకుస్థాపన చేస్తారు. ఇది స్థానిక పర్యాటక రంగానికి ఊతమివ్వనుంది.

**ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కంప్లెక్స్..**

మధ్యాహ్నం 12:00 గంటలకు అందోల్- జోగిపేట్‌లో ప్రతిష్టాత్మకంగా రూ. 20.00 కోట్ల భారీ నిధులతో నిర్మించ తలపెట్టిన సమగ్ర కార్యాలయ సముదాయం (Integrated Office Complex) నిర్మాణానికి భూమిపూజ చేస్తారు. దీనివల్ల అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట చేరి ప్రజలకు పాలన మరింత సులభతరం కానుంది. అనంతరం 12:15 గంటలకు జోగిపేట్ గ్రంథాలయంలో రూ. 53 లక్షలతో నిర్మించిన మొదటి అంతస్తును ప్రారంభిస్తారు.

**ప్రజా సేవ కోసం హెల్ప్ డెస్క్..**

చివరిగా మధ్యాహ్నం 12:30 గంటలకు జోగిపేట్‌లోని కాంగ్రెస్ కార్యాలయ భవనంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 'హెల్ప్ డెస్క్'ను మంత్రి ప్రారంభించనున్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా యంత్రాంగం నియోజకవర్గ నాయకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ప్రతిరోజు ప్రజాసేవలో మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

- బి ఆర్ ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**శివంపేట్ ఏప్రిల్ 17 (సిరి న్యూస్ )**

శివంపేట మండల కేంద్రంలో బిక్య తండా కు చెందిన సభావత్ సర్దార్ అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని తాండ వసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ కార్యకర్త కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు10,000 వేల రూపాయలు అందజేశారు పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆ కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తండా సర్పంచ్ విజయ నాయక్ నాయక్ ఉపసర్పంచ్ సుమన్ నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్ నాయక్. సురేష్ నాయక్ లాలూ నాయక్ రాజేందర్ నాయక్ తాండవాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట సబ్ జైల్ లో ట్రాన్సిట్ హోం ఏర్పాటు

## హైదరాబాద్ అడిషనల్ సీపీ శ్రీనివాస్


**జోగిపేట, ఏప్రిల్ 17, (సిరి న్యూస్):**




జోగిపేటలో విదేశీయుల కోసం ఏర్పాటు చేస్తున్న ట్రాన్సిట్ హోం త్వరలో ప్రారంభించనున్నామని అందుకు ఏర్పాట్లు పూర్తికా వస్తున్నట్లు హైదరాబాద్ అడిషనల్ సీపీ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం డిసిపి చైతన్య, సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ లతో కలిసి జోగిపేట పాత సబ్ జైల్ లో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగిపేట సబ్ జైల్ ను విదేశీయుల ట్రాన్సిట్ హోంగా ఏర్పాటు కోసం పనులు చివరి దశకు వచ్చాయన్నారు.హైదరాబాద్ సిసిఎస్ లో ప్రస్తుతం 9 మంది విదేశీయులు ఆధీనంలో ఉన్నారని ఆయన చెప్పారు. చట్ట విరుద్ధంగా దేశంలోకి ప్రవేశించే విదేశీ పౌరులు, పాస్‌పోర్ట్, వీసా తేది ముగిసిన తర్వాత కూడా దేశంలో తిరుగుతున్న వారు, జైలు శిక్షను పూర్తి చేసిన వారు, పేరోల్‌పై ఉన్నవారు ఇతర రకాల రక్షణ అవసరమైన వారికి తాత్కాలికంగా వసతి కల్పించేందుకు ట్రాన్సిట్‌హోంను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. విదేశీ కేంద్రంలో పురుషులు, మహిళలకు వేరువేరుగా 70 మంది ఉండేలా వసతులు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ 2 దుర్గయ్య తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# డిప్యూటీ చైర్మన్ గా హరివంశ నారాయణ్ సింగ్, హ్యాట్రిక్!

**హైదరాబాద్ సిరి న్యూస్ ఏప్రిల్ 17**



భారత పార్లమెంటు లోక్ సభలో ఎన్డీయే తన పట్టు ను మరోసారి చాటుకుంది. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్, వరుస గా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికై అరుదైన రికార్డు సృష్టించారు. ఎన్డీయే తరపున కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, నిర్మలా సీతారామన్ ఆయ న పేరును ప్రతిపాదించగా, విపక్షాల నుంచి ఎవరూ పోటీకి రాకపోవడంతో హరివంశ్ ఎన్నిక లాంఛనమైంది.ఈ మేరకు రాజ్యసభ చైర్మన్ అధికా రికంగా ప్రకటన చేయగానే సభలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ సందర్భంగా ప్రధాని మోదీ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను అభినందిస్తూ ప్రశంసల జల్లు కురిపించారు. ఒక సాధారణ గ్రామం నుంచి ప్రయాణాన్ని మొదలుపెట్టి, జర్నలిజం రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించి, నేడు పార్లమెంటరీ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న హరివంశ్ ప్రస్థానం స్ఫూర్తిదాయకమని ప్రధాని పేర్కొన్నారు. సభను నిష్పక్షపాతంగా, హుందాగా నడపడంలో ఆయనకు ఉన్న నేర్పు పెద్దల సభకు ఒక అలం కారమని కొనియాడారు. కేవలం అధికార పక్షమే కాకుండా, విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సహా ఇతర సభ్యులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు .

# రూ. 2 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్

**కామారెడ్డి సిరిన్యూస్,ఏప్రిల్17:**



కామారెడ్డి జిల్లా బిచ్‌కుందలో విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సత్యనారాయణ 2 లక్షల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు.ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఫిర్యాదిదారుడి నుండి లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా బిచ్‌కుందలోని తన అద్దె నివాసంలో పట్టుబడ్డాడు, ఒక ట్యాడి దుకాణంకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై సదరు వ్యక్తికీ అనుకూలంగా ఉండేందుకు ఇన్స్పెక్టర్ లంచం డిమాండ్ చేయగా సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.



# పాము కాటేసినా ఏమీ కాని జంతువులివే

పాములు అనగానే దాదాపు ప్రతి ఒక్కరూ భయంతో వణికిపోతారు. అలా కాకుండా నిమ్మలంగా ఉండే వారి సంఖ్య తక్కువే. మరీ ముఖ్యంగా విషపూరిత పాములను చూస్తే నిశ్శబ్దంగా నిలబడిపోయే వారే ఎక్కువ. కానీ, కొన్ని జంతువులకు మాత్రం ఆ భయం ఉండదు. ఎందుకంటే... వాటిపై పాము విషం ఎటువంటి ప్రభావం చూపదు! అవును, పాముకాటేసినా కూడా ఏమాత్రం ప్రమాదం ఉండని కొన్ని జంతువులు ఉన్నాయి. అవి ఏనుగులాంటి భారీ జంతువులు కాదు చిన్న చిన్న జంతువులే. పాము కాటు వేస్తే భారీ ఆకారంతో ఉండే ఏనుగు కూడా కుప్పకూలుతుంది. మరి పాము కాటును కూడా చీమ కాటులా చూసే ఈ చిన్న జంతువులు ఏవి? వీటిపై పాము విషం ఎందుకు ప్రభావం చూపదు? రండి తెలుసుకుందాం.

పాము అనగానే ముందుగా గుర్తొచ్చేది ముంగీస. ఈ రెండిటిది జాతి వైరం. అందుకే పాము అనగానే ముంగీసను తలచుకోకుండా ఉండలేం. వీటి మధ్య శత్రుత్వం ఎంతంటే, ఎక్కడ చూసినా పోరాటమే. ఈ పోరులో ముంగీసను పాము కసితీరా కాటు వేసినా అది ప్రాణాంతకం కాదు. ఎందుకంటే ముంగీస శరీరంలో ఉన్న ప్రత్యేకమైన ప్రోటీన్లు పాము విషాన్ని విరగొట్టేస్తాయి. ఇంకో మాటలో చెప్పాలంటే న్యూట్రలైజ్ చేస్తాయి. ఇవి సహజ రోగనిరోధక శక్తిని కలిగించి విషానికి విరుగుడులా పనిచేస్తాయి. విషం ఒల్లంతా పాకగుండా అడ్డుకట్ట వేస్తాయి. అయితే ఎక్కువ సార్లు కాటుకు గురైతే ముంగీస ప్రాణాలపై ప్రమాదం ఉండొచ్చు.

## ఒపోసమ్

అమెరికాలో కనిపించే ఈ జంతువు శరీరంలో లేప్టిన్‌బైండింగ్ ప్రోటీన్ అనే ఒక స్పెషల్ ప్రోటీన్ ఉంటుంది. ఇది పాము విషంలో ఉన్న హానికరమైన టాక్సిన్లను నిర్వీర్యం చేస్తుంది. ముఖ్యంగా రాటిల్ స్నేక్ వంటి అత్యంత విషపూరిత పాము కాటు అయినా ఒపోసమ్‌కి పెద్దగా ప్రభావం ఉండదు. శాస్త్రవేత్తలు ఈ ప్రోటీన్‌ను తీసుకుని పాముకాటుకు ఔషధాల తయారీలో కూడా ప్రయోగాలు చేస్తున్నారు.



## అడవిపంది

అడవుల్లో స్వేచ్ఛగా తిరుగుతూ కనిపించే అడవి పందుల శరీర నిర్మాణం బలంగా ఉండటం వల్లే కాకుండా, వీటి శరీరంలో న్యూరోటాక్సిన్ రిసిస్టెంట్ రిసెప్టర్లు ఉండటం వల్ల కూడా ఇవి పాము విషాన్ని తట్టుకోగలవు. అదే కాదు, కొన్ని పరిశోధనల ప్రకారం వీటి రక్తంలో ఐన్‌ఫ్లమేటరీ ప్రోటీన్‌ల ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల, విషాన్ని ఆగిపెట్టే ప్రాథమిక చర్య చాలా వేగంగా జరుగుతుంది. అందువల్లే పాముల కాటు వీటికి పెద్దగా ముప్పుగా మారదు.

## హనీ బ్యాడ్జర్

ప్రపంచవ్యాప్తంగా భయమంటే తెలియని ప్రాణి ఏదైనా ఉందంటే అది ఇదే. ఎదురుగా ఏ జంతువు ఉన్నా లెక్కే చేయదు. ఇది ఆఫ్రికా, ఇండియా, సౌత్ ఆసియా ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. ఈ జీవి తన దూకుడుతో చాలా పాములను వేటాడుతుంది. ఎంతో విషపూరితమైన పాముల కాటుకూ ఇది భయపడదు. హనీ బ్యాడ్జర్ శరీరంలో ఓపియోసిడ్ రిసెప్టర్లు పాము విషానికి నిరోధకంగా ఉంటాయి. పాము కాటుకు గురైనప్పుడు కొన్ని నిమిషాలు అలసట, స్తబ్దత వస్తాయి. ఇది పామును చంపి తినడం వలన కూడా దాని విషాన్ని సహించగలగడం శరీరానికి అలవాటయ్యే లక్షణంగా కూడా భావించవచ్చు.

## చెక్క ఎలుక



ఎలుకల్లో చాలా రకలా జాతులుంటాయి. వీటిలో చెక్క ఎలుక ఒకటి. ఈ చెక్క ఎలుక, ఇది పాము విషం ద్వారా ఏమాత్రం ప్రభావితం కాదు. కానీ పాములకు ఈ ఎలుకలు ఆహారమైపోతుంటాయి. పెద్ద పాములు వీటిని గుటకాయస్వాహా చేస్తుంటాయి. దీంతో ఈ ఇవి పాములకు ఆమడ దూరంలో ఉంటాయి. పాము అలికిడి వింటే తుర్రుమని పారిపోతాయి. బొరియాల్లో దాక్కుంటాయి.



# రోజూ ఈ పనులు చేస్తే.. లైఫ్ అంతా హ్యాపీ

మనం జీవితంలో ఎప్పుడూ కోరుకునేది ఏంటో చెప్పండి..? ఆనందంగా ఉండాలి.. ఆరోగ్యంగా ఉండాలి.. ఎక్కువ కాలం జీవించాలి.. ఆర్థికంగా స్థిరంగా ఉండాలి.. ఇవేగా! ఇలా మనం ఆనందంగా ఎక్కువ కాలం జీవించాలంటే తప్పకుండా ఐదు అలవాట్లను మన రోజు వారీ పనుల్లో భాగం చేసుకోవాలని అంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం.

## ఆరోగ్యకరమైన అల్పాహారం

ఉదయం లేచిన తర్వాత మన శరీరానికి అవసరమైన పోషకాలన్నీ ఉండేలా ఓ మంచి బ్రేక్ఫాస్ట్‌ని సిద్ధం చేసుకుని తినాలి. దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మానేయొద్దని అధ్యయనాలు చెబుతున్నాయి. ఉదయం కాజూ, బాదాం, పిస్తా, వాల్‌నట్స్, ఖర్జూరం లాంటి నట్స్‌తో పాటు ప్రొటీన్‌లు ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి. అప్పుడు మన శరీరం శక్తివంతంగా ఉండి రోజు వారీ పనులను హుషారుగా చేయగలుగుతుంది.

## పాజిటివ్‌గా ఉండడం

ఇంటి నుంచి బయటలు దేరి సొసైటీలోకి వెళతాం కదా. అలా బయటకు వెళ్లిన తర్వాత మొదటిసారి మీరు కలుసుకున్న పరిచయస్తుడితో మీరు చాలా పాజిటివ్‌గా మంచి విషయాలను మాట్లాడేందుకు ప్రయత్నించండి. వారు మీ పొరుగింటి వారు కావొచ్చు. ఆఫీసులో మీ కొలీగ్ అయి ఉండొచ్చు. వారితో కొంత మంచి సంభాషణను చేయండి.



దీని వల్ల ఆ పాజిటివ్ వైబ్స్ రోజంతా ఉంటాయి.

## వీలైతే ఓ కప్పు కాఫీ

ఉదయాన్నే ఓ కప్పు కాఫీ తాగడం వల్ల మనం ఆ రోజంతా రిలాక్సింగ్‌గా, ఆనందంగా ఉండొచ్చు. కాఫీ తాగడం వల్ల విసుగు, ఒత్తిడి, ఆందోళన తగ్గుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే రోజుకు ఒక కప్పుకు మించి దీన్ని తాగకూడదని గుర్తుంచుకోవాలి. ఇలా రోజును ప్రశాంతంగా మొదలు పెడితే ఆ రోజు మనం నిర్వర్తించాల్సిన బాధ్యతలన్నీ సక్రమంగా పూర్తవుతాయి.

చిన్న చిన్న వాటిలోనూ ఆనందాన్ని వెతుక్కోవడంరోజులో ఎదురయ్యే చిన్న చిన్న విషయాల్లోనూ ఆనందాన్ని వెతుక్కోండి. చల్లటి పిల్లగాలి వీస్తుందనో, సీతాకోక చిలుక రెక్కలను రెపరెప లాడిస్తూ అలా అలా ఎగురుతుందనో, చిన్న పిల్లాడు స్వచ్ఛంగా నవ్వుతున్నాడనో, మీ తోటలోని కొత్త మొక్క పూలు పూసిందనో.. ఇలా ప్రతి చిన్న విషయాన్నీ చెప్పలేనంత సంతోషంతో స్వీకరించండి. నమ్మండి మీ జీవితంలో అంతులేని ఆనందాలు.. రోజూ మిమ్మల్ని అబ్బురపరుస్తూనే ఉంటాయి.

## జీవిత లక్ష్యం

మన జీవిత లక్ష్యం ఏమిటి? అనే విషయంలో స్పష్టంగా ఉండాలి. ఉదయం లేచిన తర్వాత దాన్ని ఒకసారి గుర్తు తెచ్చుకోండి. దాని కోసం ఆ రోజులో ఏమేం చేయాలో ప్రణాళిక వేసుకోండి. అంతా బాగానే జరుగుతుందని మనసుకు పదే పదే చెప్పుకుంటూ ఉండండి. అంతే. ఉదయం లేచిన తర్వత ఈ ఐదు పనులు తప్పకుండా చేసేందుకు చూడండి. శారీరకంగా, మానసికంగా మీరు చాలా ఉత్సాహంగా ఉంటారు. విజయాలను అందుకుంటారు.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.